రోస్టర్ విధానం తప్పక పాటించాలి: జాతీయ బిసి కమిషన్ చైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి: ఉద్యోగానియమకాల్లో , విద్యాలయాలలో తప్పనిసరి రోస్టర్ విధానం పాటించాలని జాతీయ బి సి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ ఆదేశించారు. సోమ వారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతి అతిధి గృహంలో జిల్లా అధికారులతో వివధ అంశాలపై సమీక్ష నిర్వహించగా జేసి డి.కె.బాలాజీ, అడిషనల్ ఎస్.పి. వెంకటరావు, మునిసిపల్ డిప్యూటీ చంద్రమౌలీశ్వర రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి భాస్కర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జాతీయ బి సి కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ బి.సి.వర్గీకరణ మేరకు ఉద్యోగ నియామకాల రోస్టర్ విధానం తప్పక పాటించాలని అన్నారు. పరిక్షల సమయంలో క్రిమి లేయర్ / నాన్ క్రిమిలేయర్ ధ్రువపత్రాలు పరిశీలించి ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని విశ్వవిద్యాలయాలలో అమలు చేస్తున్న రోస్టర్ వివరాలు కమిషన్ కు పంపాలని సూచించారు. పోలీస్ శాఖలో అమలవుతున్న వివరాలు అడిషనల్ ఎస్.పి. వివరిస్తూ శాఖలో నియా మకాలు బోర్డు చేపడుతుందని రోస్టర్ తప్పనిసరి పాటించడం జరుగుతున్నదని వివరించారు.జేసి వివరిస్తూ బిసిలలో ఎ బి సి డి ఇ వర్గీకరణ వుందని , 136 ఉపకులాలు వున్నాయని తెలిపారు. బి.సి.లకు జిల్లాలో పాటశాలవిద్యకు సంబందించి 44 , కళాశాల విద్యకు సంబంధించి 21 వసతి గృహాలు వున్నాయని, విద్యాదీవేన పథకంతో ఫీజు రీయంబర్స్ , వసతి దీవెన పథకం ద్వారా వంద శాతం హాస్టల్ ఫీజులు చెల్లించడం , విదేశీ విద్య అమలు వంటివి జరుగుతున్నాయని వివరించారు. మునిసిపల్ ఎన్నికల్లో బి.సి.లకు 33%, మహిళలకు 50 % కేటాయింపు జరిగిందని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కూడా రోస్టర్ పాటిస్తున్నామని వివరించారు. ఈ సమీక్షలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అన్ని పార్టీల బ్యానర్లకు ఒకే రూల్ పాటించాలి : బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మున్సిపల్ అధికారులు అన్ని పార్టీల బ్యానర్లకు ఒకే రూల్ పాటించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశం పార్టీ బ్యానర్లను తొలగించడం వైసీపీ బ్యానర్లను ఉంచడం పై సోమవారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి చలో మున్సిపాలిటీ చేపట్టి మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో వైసీపీ బ్యానర్లు తొలగిస్తే మా బ్యానర్లు తొలగించండి లేకుంటే అందరికి ఒకే న్యాయం పాటించండి.. అంతే కానీ ఎవరో చెప్పారని అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. అధికారులపై చాటపరమైన చర్యలు తీసుకోడానికి వెనుకడానని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని, ఖచ్చితంగా అధికారులు చాటపరమైన చర్యలు చెప్పాడుతామన్నారు. ఇలానే ప్రవర్తిస్తే భారీ ధర్నా నిర్వహిస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలపరిదిలోని తిక్కవరం గ్రామంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ప్రతిష్ఠ కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. జై భీమ్ సేవాసమితి మరియు తిక్కవరం గ్రామ ప్రజలు సంయుక్తంగా చేశారు. ఈకార్యక్రమంలో జై భీమ్ సేవాసమితి అధ్యక్షులు జగన్నాటి మస్తాన్, ప్రదాన కార్యదర్శి గార రత్నాకర్, ఉపాధ్యక్షులు నన్నంరా మయ్య ,సంయుక్తకార్యదర్శి కావలి శివప్రసాద్ , కోశాధికారి బిక్కి భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నమేడు గ్రామస్తులకు యువరైతు కుచ్చుటోపి

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మండలపరిధిలో అన్నమేడు గ్రామానికి చెందిన ఓ యువరైతు తనని నమ్మి అప్పులు ఇచ్చిన గ్రామస్తులను నిలువునా ముంచాడు. గ్రామపరిధిలో 20 ఎకరాల పొలంను, కాపులూరు గ్రామపరిధిలో 50ఎకరాల పొలంను కౌలుచేస్తూ అందరితో మంచిగా మసలసాగాడు. అందినకాడికి అందరి దగ్గర అప్పులు చేశాడు. అప్పులు తీర్చే మార్గం కానరాక, ఐ.పి. బాటపట్టాడు. సుమారు 75 మంది వ్యక్తులకు, రెండు కోట్ల పైచిలుకు అప్పు చెల్లించాల్సి ఉంది. సోమవారం అన్నమేడు గ్రామస్తులకు కోర్టు ద్వారా సదరువ్యక్తి ఐపి దాఖలు చేసిన పత్రాలు చేరడంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గ్రామంలోని మహిళలు తమ వద్దనున్న నగలను బ్యాంకుల్లో తక్కువ వడ్డీకి కుదువ పెట్టిమరి ఇతనికి అప్పుగా డబ్బు ఇచ్చి ఉన్నారు. అన్నమేడు, వేమగుంటపాలెం, మర్లపల్లి తదితర గ్రామాలలో ఈవ్యక్తి బారినపడ్డ బాధితులు ఉన్నట్లు తెలుస్తుంది. అన్నమేడు గ్రామానికి చెందిన నలుగురు పేద గిరిజనులు కూడా ఈవ్యక్తి బారినపడడం గమనార్హం. సదరు వ్యక్తి వ్యవసాయం చేసి అప్పుల పాలు కాలేదని, తమ వద్ద తీసుకున్న సొమ్మును మరిఎక్కడో దాచి, నాటకాలు ఆడుతున్నాడని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. అధిక వడ్డీల ఆశతో మోసపోయిన వారు కొందరైతే, తమకు అవసరానికి అక్కరకొస్తాయని అతనికి అప్పుగా డబ్బు ఇచ్చిన వారు మరికొం దరు.ఏదేమైనా అధిక వడ్డీల ఆశకు ప్రజలు లోనుకాకుండా ఉండాల్సింది. నేల విడిచి సాము చేసిన సంధాన సదరు యువరైతు సొమ్ము ఒకరిది, సోకు మరొకరిది లెక్కన, మితిమీరిన ఖర్చులతో వ్యవసాయంచేసి వీధిలపాలయ్యాడు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుచేయాలి: తహసీల్దార్

విశాలాంధ్ర - బాలాయపల్లి : ఓటర్లు నమోదు కార్యక్రమం లో బూతు లెవల్ అధికారులు బాధ్యతగా పనిచేయాలని బాలాయపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు ఓటర్లు నమోదు కార్యక్రమం పై తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో ఎవరైతే నివాసం ఉంటున్నారో వాళ్ళ ఓట్లు ను ప్రత్యేకంగా పరిశీలించి ఉన్నాయా లేవా గుర్తించి వెంటనే నమోదు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఇక గ్రామంలో లేకుండా వేరే గ్రామం లో ఉంటూ రెండు దగ్గర్ల ఓట్లు ఉన్న వారిని వెంటనే గుర్తించి వారికి నోటీసు అందజేసి వారి ఓట్లును తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణ చంద్ డిప్యూటీ తాసిల్దార్ మస్తాన్, బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

భూమన కరుణాకర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వరదయ్యపాలెం ఎంపీపీ పద్మప్రియ వసతి

గృహాల్లో విద్యార్థినులకు విద్యాసామగ్రి పంపిణీ

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాల్లో సోమవారం నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక లు ప్రభుత్వం అందజేసిన విద్యాసామగ్రిని దుప్పట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జై అభివృద్ధికి అత్యధిక పాదాన్యత నిస్తున్నారని తెలిపారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలు,అంగన్వాడీలు, వసంత గృహాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచారని తెలియజేశారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ విద్యాభివృద్ధికి సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుధామణి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు సరిత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

12 మోటర్ సైకిల్ స్వాధీనం

విశాలాంధ్ర-కోట: నెల్లూరు,ప్రకాశం,తిరుపతి జిల్లాలలో మోటార్ సైకిల్ దొంగ తనం చేస్తున్న నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం గండవరం గ్రామానికి చెందిన మల్లికార్జున అలియాస్ వెంకటేశ్వర్లు అనే అంతర్ జిల్లాల దొంగను సోమవారం రాత్రి కోట ఎస్సై పుల్లారావు అరెస్టు చేశారు.ఈ క్రమంలోనే డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిల్ లను,అంతర్ జిల్లాల దొంగ మల్లికార్జున్ ను ప్రవేశపెట్టారు.ఈసందర్భంగా డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నిందితుడు పై మూడు జిల్లాల్లో ఇప్పటివరకు 51 కేసులు నమోదయినాయని తెలిపారు. కోట చిట్టమూరు వాకాడు ఎస్సైలు పుల్లారావు, రఘురాం,గోపి వారి సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి అంతర్ జిల్లాల దొంగను అదుపులోకి తీసుకుని విచారించి 12 మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్న మూడు మండలాల ఎస్సైలను,సిబ్బందిని ఆయన అభినందించారు.

విద్యుత్ కార్మికుల మహా ధర్నా విజయవంతం

పోలీసులు కార్మికులకు మధ్య రణరంగంగా మారిన లక్ష్మీపురం సర్కిల్

సమస్యలు పరిష్కరించకుంటే ఆగస్టు 10 తర్వాత నిరవధిక సమ్మె

ఏపీ విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల పోరాట కమిటీ నిర్ణయం

విశాలాంధ్ర - తిరుపతి: ముఖ్యమంత్రి హామీ మేరకు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, 45 శాతం ఫిట్మెంట్ మూడు వెయిటేజీలతో కూడిన పిఆర్సి ని శాశ్వత ఉద్యోగులకు ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, కారుణ్య నియా మకాల్లో అడ్డగోలు నిబంధనలను రద్దు చేయాలని, 2022 ఆధారం గా పిఆర్‌సి వేతనాలు, కార్మికులకు అందించాలని కోరుతూ సోమ వారం నాడు విద్యుత్ కార్మికులు చేపట్టిన మహా ధర్నా కార్యక్రమం విజయవంతం అయింది. ఏపీ విద్యుత్తు కార్మిక సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో డిస్కం కార్యాలయం ఎదుట ఈమహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కమిటీ నాయకులు గత వారం రోజులుగా ప్రకటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాటి ఉదయం డిస్కం పరిధిలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిమంది విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తిరుపతికి చేరుకున్నారు. ధర్నా కార్యక్రమాన్ని విఫలం చేయడానికి పోలీసులు బృందాలుగా ఏర్పడి ఆదివారం సాయంత్రం నుంచే కార్మికులను అరెస్టులు చేయటం నిర్బంధంలోకి, తీసుకోవడం, నోటీసులు ఇవ్వడం కార్యక్రమానికి రావద్దని పోలీసులు బెదిరింపులకు పూనుకో వడం జరిగింది. ఇవేవీ లక్ష్యపెట్టని కార్మికులు పెద్ద సంఖ్యలో తిరుపతి పట్టణానికి చేరుకున్నారు. నిర్వాహకులు సోమవారం నాటి ఉదయం 10 గంటలకు ప్రదర్శన ప్రారంభం అవుతుందని ముందుగా ప్రకటిం చారు. లక్ష్మీపురం సర్కిల్ వద్ద కనవడిన విద్యుత్ కార్మికులందరినీ ఉదయం నుంచే అరెస్టులు చేయడం పోలీసులు ప్రారంభించారు. విద్యుత్ కార్మికులకు మద్దతు ప్రకటించడానికి విచ్చేసిన సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు, సిఐటీయు రాష్ట్ర ఉపా ధ్యక్షులు కందారపు మురళి, తిరుపతి నగర కార్యదర్శి వేణుగోపాల్ తదితరులను లక్ష్మీపురం సర్కిల్ పెట్రోలు బంకు వద్ద అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులు పెద్ద సంఖ్యలో గుమి గూడి నేతలను అరెస్టు చేసి తూర్పు పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో కార్మికులు ఆగ్రహంతో రగిలిపోయి వేల సంఖ్యలో ఒక్క ఉదుటున లక్ష్మీపురం సర్కిల్ వద్దకి ఎర్రజెండాలతో చేరుకున్నారు. పదుల సంఖ్యలో ఉన్న పోలీసులు వేల సంఖ్యలో ఉన్న కార్మికులను కట్టడి చేయలేక చేతులెత్తేశారు. కొందరు పోలీసులు లాఠీచార్జి చేయడానికి ప్రయత్నించినా కార్మికులను నిలువరించలేకపోయారు. దీంతో చుట్టు పక్కల మోహరించి ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఎస్పీడిసీఎల్ కార్యాలయానికి భారీ ప్రదర్శనను నిర్వహిం చారు. వేలాది మందితో ఎస్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట రెండు గం టల పాటు ధర్నా సాగింది.ఈ సందర్భంగా పోరాట కమిటీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి ప్రసంగిస్తూ ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ముందస్తు అనుమతి తీసుకున్నప్పటికీ పోలీసులు చేసిన ఓవరాక్షన్ అప్రజాస్వామికంగా ఉందని ఆయన విమర్శిం చారు. పోలీసు నిర్బంధాలతో ఉద్యమాలు ఆగిపోవడానికి ఇది బోగస్ జేఏసీ కాదని... పోరాట కమిటీ అని ఆయన అన్నారు.తక్షణం రాష్ట్ర ప్రభు త్వం తమ సమస్యల్ని పరిష్కరించకుంటే ఆగస్టు పది నుంచి నిరవధిక సమ్మె తప్పదని పోరాట కమిటీ కార్యదర్శి సుబ్బిరెడ్డి ప్రకటిం చారు.పోరాట కమిటీ కన్వీనర్ శివయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం, డిస్కాం అధికారులు చూపిస్తున్న నిర్ల క్ష్యాన్ని తాము ఇకపై సహించబోమని తాము చేపట్టబోయే నిరవధిక సమ్మె కారణంగా విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షులు బాలకాశి, కట్టా నాగరాజు, గంగయ్య చంద్రశేఖర్ డిస్కం నేతలు ఎస్. శివ శంకర్, బ్రహ్మానందరెడ్డి రామలింగారెడ్డి తదితరుల తోపాటు నాయబ్ రసూల్ శ్రీనివాసులు కిరణ్ మణి, టి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.ప్రజా ఉద్యమాలపై అప్రజాస్వామిక విధా నాలు విడనాడాలి: మాజీ ఎంపీ మధు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి తాను ఇచ్చిన హామీలను అమలుపరచకుండా జాగు చేయ డమే కాకుండా హామీలను అమలు చేయమన్న నేరానికి... కార్మికు లపై నిర్బంధానికి పాల్పడడం, సంఘీభావం తెలియజేయాలని వచ్చిన తమలాంటి వాళ్ళను అరెస్టులు చేసి గంటల తరబడి పోలీస్ స్టేషన్లో నిర్బం ధించడం దారుణమని విమర్శించారు. తూర్పు పోలీస్ స్టేషన్లో తమతో పాటు 26 మంది కార్మికులు అరెస్టయ్యారని తెలిపారు. తక్షణం నిర్బంధాన్ని మానుకొని విద్యుత్ కార్మికులకు న్యా యం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు మధు, కందారపు మురళిలతో పాటు పలువురు కార్మికులను నిర్బంధించారు.విద్యుత్ కార్మికుల పోరాటానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ సిఐటియు జిల్లా నేతలు టి. సుబ్రమణ్యం వేణుగోపాల్ రామకృష్ణ తదితర నేతలతో కలిసి ధర్నాలో పాల్గొని మద్దతు ప్రకటించారు.'అధికారులతో చర్చలు జరిపిన విద్యుత్ నేతలు ధర్నా సందర్భంగా డిస్కం అధికారులు పోరాట కమిటీ నేతలను ఆహ్వానించి చర్చలు జరిపారు కమిటీ ప్రతిపాదిస్తున్న పలు అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు ప్రకటించారు. అనంతరం విద్యుత్ పోరాట కమిటీ నేతలు ధర్నాను విరమింప చేశారు.

కేంద్రమంత్రితో ఆదికేశవులునాయుడు కుమార్తె భేటీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: టీటీడీ మాజీ ఛైర్మన్ ఆదికేశవులు నాయుడు, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సత్యప్రభ దంపతుల కుమార్తె తేజేశ్వరి సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి రాందాస్ అథోల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె తిరుమలలో ఆనంద నిలయం, అనంత స్వర్ణమయం గురించి చర్చించారు. ఇందుకు కేంద్రమంత్రి రాందాస్ సానుకూలంగా స్పందించినట్లు తేజేశ్వరి చెప్పారు.

'బియ్యపు మధూ...! మీకు నేనే ఎక్కువ : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "బియ్యపు మధూ...! మీ స్థాయికి నేనే ఎక్కువ. చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ఎందుకు రాజూ...? నువ్వో కామెడీ కింగ్. ప్రెస్ మీట్ ద్వారా గంటకు పైగా మంచి కాలక్షేపం ఇచ్చావు. నీవు ప్రెస్టేషన్ తో మాట్లాడుతున్నావని బాగా అర్థమైంది. నీ పిచ్చి మాటలు ఇంకైనా ఆపు" అంటూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డిపై తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వ్యంగాస్త్రాలు సంధించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో చంద్రబాబునాయుడు సభ విజయవంతం కావడంతో బియ్యపు మధుకు వణుకు పుడుతోందన్నారు. ఆయనపై పోటీకి చంద్రబాబు లేదా లోకేష్ రావాలని సవాల్ విసరడం హాస్యాస్ప దమన్నారు. వారి స్థాయి తెలియకుండా బియ్యపు మధు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రెస్టేషన్ లో బియ్యపు మధు ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. తమ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాను జన్మించక మునుపు తన పెద్దలు సంపాదించిన ఆస్తి గురించి బియ్యపు మధు ఇపుడు మాట్లాడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. శ్రీకాళహస్తిలో విజయలక్ష్మి సినిమా థియేటరు ఎవరిదో అందరికీ తెలుసన్నారు. ఆ సినిమా హాలు బొజ్జల కుటుంబానిది చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎపుడు సమావేశం ఏర్పాటు చేసినా కరోనా సమయంలో తాను చాలా సేవలు చేశానని బియ్యపు మధు చెబుతుంటారని... ఆయన మూలంగా సుమారు 165 మంది చని పోయారనే విషయం మాత్రం చెప్పడం లేదన్నారు. కొవిడ్ వేళ ఒక్కొక్కరికి రూ.25లు విలువ చేసే వస్తువులు పంపిణీ చేసి... పేదల కుటుంబాలను తానే పోషించినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపదలో పేదలకు చేసిన సేవ మళ్లీ ఎవరైనా చెప్పుకుంటారా అని బొజ్జల సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా పేరుతో పరిశ్రమలు, విద్యా, వ్యాపార సంస్థల వద్ద బియ్యపు మధు ఎంత వసూలు చేశారో చెప్పాలన్నారు. తన చిన్నాన్న హరినాథరెడ్డిని తాను చంపానని 14నెలలు తరువాత చెబుతున్నావని... ఇంతకాలం నిద్ర పోయావా అని ప్రశ్నించారు. ముక్కంటి ఆలయంలో ఒక ఈఈ వేరే కారణాలతో ఆత్మహత్య చేసుకుంటే ఆ నెపం తమ కుటుంబంపై నెట్టడం ఏమిటన్నారు. ఈ సంఘటన జరిగి దశాబ్ద కాలం దాటిందని... ఇంతకాలం ఏం చేస్తున్నారని బొజ్జల సుధీర్ ప్రశ్నించారు. తొట్టంబేడు మండలంలో పాత బోర్లు మరమ్మతు చేయించి 'గంగ' నీటి కోసం రూ.1.10కోట్లు ఖర్చు చేశానని చెప్పడం ఏమిటన్నారు. ఆ ఖర్చు రూ.5లక్షలు కూడా దాటదన్నారు. తొట్టంబేడులో 6వేల ఎకరాలు సాగు ఉండగా... బియ్యపు మధు 11వేల ఎకరాలు ఎలా నీరు అందిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తాను చేసే సెల్ఫీ ఛాలెంజ్ లకు ఎందుకు సమాధానం చెప్పడం లేదన్నారు. బియ్యపు మధు చెప్పేవన్నీ అబద్ధాలే అన్నారు. తమ కుటుంబం అక్రమాలు, అన్యాయాలకు పాల్పడుతుంటే శ్రీకాళహస్తి ప్రజలు 40ఏళ్లు ఎందుకు ఆదరిం చారన్నారు. శ్రీకాళహస్తి ప్రజలు వెర్రి వారు కాదని తగిన సమయంలో బియ్యపు మధుకు బుద్ధి చెబుతార న్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు గాలి చలపతినాయుడు, విజయకుమార్, చెలికం పాపిరెడ్డి,తాటిపర్తి ఈశ్వరరెడ్డి, బొల్లినేని జగన్నాథం నాయుడు, రంగినేని చెంచయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్చకులు,పురోహితులకు స్వయంపాక సమర్పణం

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని బాలిరెడ్డిపాళెంలో గల శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడుపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రామిరెడ్డి వెంకటరామిరెడ్డి,హైమావతమ్మ దంపతుల దాతృత్వంతో ఒంగోలు గాంధీ రోడ్డు శ్రీ అనంత కోదండ రామాలయంలో 25 మంది అర్చకులు ,పురోహితులకు 60 వేల రూపాయల విలువచేసే ఫల సరుకులు,కూరగాయలు,సంభావనను ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంత కళ్యాణ చక్రవర్తి,బాపట్ల జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు మేడూరి జానకిరామ్ చేతుల మీదుగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంత కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ అధిక మాసంలో చేసే దానధర్మాలు అత్యంత పవిత్రమైన ఫలితాలను అందిస్తాయన్న ఉద్దేశంతో దాతలు ఆర్థికంగా వెనుకబడిన అర్చక,పురోహితుల కుటుంబాలకు చేయూతనందించాలనే మంచి ఆలోచనతో ఇటువంటి కార్యక్రమాలను చేయడం ముదావహమని ఈ సందర్భంగా దాతలకు అర్చక, పురోహిత కుటుంబాల తరపున అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ దీవి మురళీకృష్ణ, మాధవి ,కిషోర్, పావని, ప్రవీణ,కళ్యాణ్,కార్తీక్,దీవి రంగ ప్రసన్న,ముప్పాళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకవి గద్దర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - రేణిగుంట : ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి, ప్రజా గాయకుడు గద్దర్ నవ తరానికి తన విప్లవ గేయాలతో దోపిడీ వ్యవస్థపై తిరుగు బాటు బావుట ఎగరేసిన వేగుచుక్క గద్దర్ అని ఆంధ్రప్ర దేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జే.తులసిరాజన్ తెలిపారు. రేణిగుంట బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ ఆశయ సాధనకు కార్మిక లోకం స్ఫూర్తితో విప్లవోద్యమాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియసి నాయకులు జెవి చలపతి, ఖాదర్ వల్లి, సంజర్, భాస్కర్ నాయుడు, బాలా, రాహంతుల్లా, ఖాదర్ బాషా తదితరులు కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులర్పించారు.

విద్యార్థి నాయకులపై దాడి దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర - తిరుపతి: ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక మాస్టర్ ప్లాన్ రోడ్లకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకుడి పై దాడికి నిరసనగా ఎస్వీయూ గోల్డెన్ జూబ్లీ ఆర్చ్ గేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మాస్టర్ ప్లాన్ రోడ్లకు వ్యతిరేకంగా గత కొద్దిరోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతుంటే నిన్నటి రోజున విద్యార్థి సంఘం నేతలు మల్లికార్జున, శివశంకర్ నాయకుల పై నిన్నటి రాత్రి 11 గంటల పైన వైసిపి నాయకులు దాడి చేయడం జరిగింది దాడి చేసిన వైసీపీ విద్యార్థి విభాగం గుండాల్ని అరెస్టు చేయాలని మాస్టర్ ప్లాన్ రోడ్లను యూనివర్సిటీలో రద్దు చేయాలని కోరుతూ రేపు యూనివర్సిటీ బందుకు పిలుపు విద్యార్థి యువజన సంఘాల ఐక్య చారాచరణ సమితి పిలుపునిచ్చింది. ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకుల మీద దాడికి నిరసనగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఆర్కే నాయుడు, చిన్న, రాఘవేంద్ర, శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి తన రాజకీయ కార్యకలాపాల కేంద్రంగా వాడుకుంటున్నాడని మాస్టర్ ప్లాన్ రోడ్లు వద్దన్నందుకు వైసీపీ విద్యార్థి నేతల దగ్గర నుంచి విద్యార్థి సంఘం నేతలకు బెదిరింపులకు పాల్పడుతున్నారని నిన్న రాత్రి మల్లికార్జున శివశంకర్ నాయకుల దాడిని వారు ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు దాడి చేసిన గుండాలని అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రశాంతమైన విశ్వవిద్యాలయంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో వైసీపీ చేస్తున్న కుట్రలని విద్యార్థులు ఉద్యోగులు మేధావులు పరిశోధకులు ఎవరు కూడా స్వాగతించట్లేదని కేవలం కొంతమంది వైసీపీ అనుకూలమైన వ్యక్తులని కూర్చోబెట్టుకొని అవివేకమని వారన్నారు ఎక్కడైనా చిన్న స్కూల్ జోన్లకే వీడు బేకర్లు బోర్డులు పెడతారని రాయలసీమకే తలమానికమైన విశ్వవిద్యాలయంలో ఎందుకు రోడ్ వెయ్యాలని మొండి పట్టు పడుతున్నారో విద్యార్థులకు అర్థం కావట్లేదని విశ్వవిద్యాలయం ఉన్నది రోడ్ల కోసం, సెవెన్ స్టార్ హోటల్ కోసం కాదని మేధావులను తయారు చేసే దానికి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని ప్రశాంత వాతావరణంలో విశ్వవిద్యాలయాన్ని విద్యను కొనసాగే విధంగా పాలకులు వ్యవహరించేలా తప్ప విశ్వవిద్యాలయాన్ని నాశనం చేసే పనులు ఎవరో చూస్తా ఊరుకోరని వారు ఈ సందర్భంగా తెలియజేశారు రేపు విశ్వవిద్యాలయ బంద్ కి అన్ని విద్యార్థి విద్యార్థి యువజన సంఘాల మద్దతు ఉందని పట్టణంలోని రాజకీయ పార్టీల పార్టీల మద్దతు కూడా బందుకు కోరడం జరిగిందని వారు తెలియజేశారు యూనివర్సిటీలో మాస్టర్ ప్లాన్ రోడ్లను విరమించుకునే అంతవరకు వారు తెలియజేశారు విశ్వవిద్యాలయ ప్రశాంతత కోసం అధికార పార్టీ దాడులకైన, కేసులకైనా, బెదిరింపుల కైనా లొంగేదే లేదని యూనివర్సిటీ పరిరక్షణ తమ దేముని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఆనంద గౌడ్ రామ్మోహన్,బండి చలపతి, నాగేంద్ర, నాదముని, అక్కులప్ప నాయక్, హేమంత్ రాయల్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఏడిపిఎస్ ఘన నివాళులు

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : బుల్లెట్ విప్లవం కన్నా బ్యాలెట్ విప్లవమే మిన్న". ప్రజా యుద్ధనౌక గా పేరు గడించిన గద్దర్ ప్రజల విముక్తి సాయుధ పోరాటం తోనే సాధ్యపడుతుందన్న నమ్మకంతో దశాబ్దాలుగా విప్లవ గీతాలు ఆలపించి ప్రజలను ఎంతగానో చైతన్య వంతులను చేశారు. చివరకు ఆయన ప్రజల విముక్తి బుల్లెట్టుతో సాధ్యపడదు అన్న వాస్తవాన్ని గ్రహించి బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రజలకు అందించిన బ్యాలెట్ తోనే విముక్తి సాధ్యపడుతుందన్న నిజాన్ని గ్రహించి ఆ బాటలోనే నడవడానికి పార్టీని స్థాపించాడు. స్థాపించిన కొద్ది నెలలకే హఠాత్ మరణం చెందడం భారతదేశానికి బహుజనులకు తీరని లోటుగా మేము భావిస్తున్నాము. గద్దర్ అన్న ఆత్మకు దళిత బహుజన నేతలు అశ్రు నివాళులు ఇస్తున్నాము. ఈ కార్యక్రమం అంబేడ్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు యరబోతు సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. గద్దర్ అన్నకు నివాళులర్పించినవారు ఆవల ప్రసాద్ ఏడిపిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరుణాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దామోదర్ రెడ్డి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ దేవస్థానం చైర్మన్ నూతనంగా నియామ కమైన భూమన కరుణాకర్ రెడ్డిని సోమవారం వరదయ్యపాలెం ఎంపీపీ పద్మ ప్రియ దామోదర్ రెడ్డి ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి సాలవాతో శతకరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు,శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బుచ్చినా యుడు కండ్రిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి,సర్పంచులు చంద్రారెడ్డి ,శ్రీధర్ రెడ్డి,దేవాంగ సంఘం అధ్యక్షుడు పృథ్వి రవి,వైసిపి నాయకులు ప్రదీప్ రెడ్డి కౌశిక్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మత్స్య సంపదను దోచుకెళ్తున్న తమిళ జాలర్లు

- మేమెలా బ్రతకాలంటున్న ఆంధ్ర మత్స్యకారులు

విశాలాంధ్ర - వాకాడు: సముద్ర తీరం వెంబడ చేపల వేటే జీవన ఉపాధిగా సాగిస్తున్న మత్స్యకారులకు ఏప్రిల్ 15వ తారీకు నుంచి జూన్ 15వ తారీకు వరకు అంటే రెండు నెలల పాటు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సముద్రంలో వేట సాగించరాదని అధికారులు నిషేధ ఆజ్ఞలు ఉంచడంతో తమ కుటుంబాలను పోషించుకునేందుకు సముద్రం అంచున బ్రతుకుతున్న మత్స్యకారు కుటుంబాలు అప్పులు తెచ్చుకుని రెండు నెలల పాటు కుటుంబాలు పోషించుకుని నిషేధ ఆజ్ఞలు అయిన తరువాత కొత్త వలలు తెచ్చుకుని తమకున్న బోట్లను మరమ్మతులు చేసుకుని వేట సాగిస్తున్న తరుణంలో కొద్దో గొప్పో రొయ్యలు,చాపలు మత్స్యకారులకు లభిస్తున్న తరుణంలో తాము చేసిన అప్పులు తీరిపోతాయని రాత్రనకా పగలనకా తేడా తెలియకుండా సముద్రం మీదకు వేటకు వెళుతున్న తరుణంలో తమిళ ప్రాంతానికి చెందిన నాగపట్నం,తూర్తుకుడి,కారైకాల్ ప్రాంతాలకు చెందిన కొంతమంది జాలర్లు ఈ ప్రాంతంలో వేటకు అనువైన వైట్ కుప్పం, ఓడపాలెం నుండి తూపిలిపాలెం వరకు భారీ స్థాయిలో ఉన్న జట్టి బోట్లను తమిళ్ జాలర్లు సముద్రం మీదకు పరుగులు పెట్టిస్తూ ఆంధ్ర జాలర్లు వేటాడే ప్రాంతమునకు వేటకు వచ్చి ఆంధ్ర జాలర్లు వేసిన వలను తెంపేస్తున్నారు ఆంధ్ర జాలర్లు వాళ్ళకి ఉన్న చిన్న బోట్లను వేసుకొని వెళ్లి తమిళ జాలర్లు కు ఆంధ్ర జాలర్లకు అడ్డు తగిలి ఈ ప్రాంతానికి రావద్దని చెబితే తమిళ జాలర్లు తిరిగి మారు మాట లేకుండా అతివేగంగా ఉన్న తన బోట్లతో ఆంధ్రా జాలర్ల ఉపయోగిస్తున్న బోట్లను ఢీ కొడుతున్నారు అంతేకాక తమిళ్ జాలర్లు వేటకు వచ్చే సమయంలో వారికి అడ్డు తగిలిన వారిని ఎదుర్కొనేందుకు వినపరాడ్లు,ఇనప గుండ్లు తెచ్చి ఆంధ్ర జాలర్ల పై దాడికి దిగుతున్నారు అదే కోవాలో ఆదివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఆంధ్రా జాలర్లు వేట సాగిస్తున్న వైట్ కుప్పం ప్రాంతంలో తమిళ జాలర్లు సుమారు 30నుంచి40 వరకు జట్టి బోట్లతో వేటసాగిస్తుండడంతో వేటసాగించద్దు అని ఎదుర్కొన్న వైట్ కుప్పం జాలర్ల బోట్లను ఢీ కొట్టి వారి మీదకు మారనాయుధాలు విసిరారు తమిళ ప్రాంతానికి చెందిన సుమారు 30 నుండి 40 బోట్లు వరకు ఈ ప్రాంతంలో వేటసాగిస్తున్నారని వాటిని అధికారులు అరికట్టకపోతే తాము జీవన ఉపాధిని కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతామని అధికారులు,నాయకులు చొరవ తీసుకొని తమిళ జాలర్లు ఈ ప్రాంతంలో చేపల వేటకు రానివ్వకుండా గతంలో ఉన్న హద్దులు ప్రకారం ఎవరు ప్రాంతాలలో వారే వేటసాగించుకోనెల చెయ్యాలని మొదట లోని అధికారులు చొరవ తీసుకొని తమిళ జాలర్లను ఈ ప్రాంతానికి రానివ్వకుండా చర్యలు తీసుకోకపోతే ఆంధ్ర తమిళ్ జాలర్ల మధ్య వివాదాలు తలెత్తే అవకాశం ఉందని ఈ ప్రాంత మత్స్యకారులు అధికారులను,నాయకులను వేడుకుం టున్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, డక్కిలి, ఏర్పేడు, తడ, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, శాంతిపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించిన చైర్మన్ కమిషనర్

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపై రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ నిధుల ద్వారా జరుగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను సోమవారం రోజున మున్సిపల్ చైర్మన్ హలీం భాష కమిషన్ నరసింహ ప్రసాద్ రెడ్డి కౌన్సిలర్ ఎండి అమ్ము పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రజలు వాకింగ్ చేసుకోవడానికి వీలుగా ఈ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు నిత్యము వాకింగ్ చేయడం వలన పట్టణ ప్రజలంతా ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు ఈ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కొత్తపల్లి చెంగ రెడ్డి కి సూచించడం జరిగిందన్నారు నాణ్యతతో పనులు చేయాలని సూచించామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లెపల్లె పంచాయతీ సర్పంచ్ పదవి కోసం నేటి నుండి నామినేషన్లు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండల పరిధిలోని నె లే పల్లె పంచాయతీ సర్పంచ్ పదవి కోసం నోటిఫికేషన్ విడుదల ఇచ్చినట్లు ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. సంవత్సరం ఆగస్టు నెలలో సర్పంచిగా పనిచేస్తున్న మన్నారయ్య యాదవ్ తన పదవికి రాజీనామా చేశారు. నేపథ్యంలో ఉప సర్పంచ్ గా ఉన్న రవీంద్రారెడ్డి ఇంచార్జ్ సర్పంచిగా కొనసాగారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేసింది. ఈ ఎన్నికల కోసం 8 9 10 తేదీలలో నామినేషన్లు స్వీకరిస్తామని ఎంపీడీవో తెలిపారు. మరో తొమ్మిది నెలల్లో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నెల్లేపల్లి పంచాయతీలో సర్పంచ్ పదవికి గతంలో జరిగిన విధంగా ఏకగ్రీవమవుతుందా లేక టిడిపి వైసిపి పోటీ పడుతుందా అన్నది తేలాల్చి ఉంది. సర్పంచ్ పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించడంతో తాజా మాజీ సర్పంచ్ మన్నారయ్య యాదవ్ మాజీ ఎంపీపీ ప్రగతి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి జిల్లా టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఈ పంచాయతీకి చెందినవారు కావడం తో మండల పరిధిలోని ప్రజలు ఈ సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయా లేదా ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీ పడతాయా అన్న చర్చలు విపరీతంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టిడిపి పార్టీలు ఎలాగైనా ఈ ఎన్నికల్లో తమ మద్దతు దారుణం సర్పంచిగా గెలిపించుకోవాలని ఇప్పటికే చర్చలు ప్రారంభించారు.

బంగారు తిరుత్తణిలో ఆడికృత్తిక ఉత్సవాలు

విశాలాంధ్ర - సోమల : సోమల లో వెలసిన వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భక్తులు మరియు నాయకులూ పాల్గొన్నారు. సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పాల్గొన్నారు. ఆయనకు అర్చకులు తీర్థప్రసాదాలను అందచేశారు.

గణనాథుని సేవలో రాష్ట్ర చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి నాయక స్వామి దర్శనార్థం ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ విప్ మరియు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో సోమవారం కానిపాకం విచ్చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. వేద పండితులచే ఆశీర్వచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్ వి కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతికి ఘన నివాళి

విశాలాంధ్ర - పుంగనూరు:-విప్లవ ప్రజా గాయకుడు గద్దర్ ఆదివారం రోజున అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడంతో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఆర్ అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట గద్దర్ చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ ఆర్ అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఉద్యమం జరిగినా గద్దర్ తన గానంతో ఉద్యమానికి ఊపిరి పోసేవారు అన్నారు తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో తన వంతు ప్రత్యేక పాత్ర పోషించడంతోపాటు ఉద్యమంలో ఉన్న ప్రతి ఒక్కరిని ఉత్తేజపరిచే విధంగా గానం చేసి తెలంగాణ ఉద్యమం సాధ్యమై తెలంగాణ రాష్ట్రం రావడానికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు ఎప్పుడు ప్రజల్లోనే ఉంటూ ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసిన ప్రజా గాయకుడు గద్దర్ లేకపోవడం సమాజానికి ఎంతో లోటు అన్నారు అలాంటి మహనీయుని మృతికి నివాళు లర్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సభ్యులు పెంచుపల్లి కృష్ణప్ప శ్రీనివాసులు నాగరాజు భాస్కర్ కమ్మిరెడ్డి చిన్నప్ప మునుస్వామి మంజు తదితరులు పాల్గొన్నారు.

11వ పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక పట్టణంలోని పెన్షనర్ల సంఘం కార్యాలయం నందు సోమవారం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్ సికి సంబంధించిన బకాయిలు పెండింగ్ లో ఉన్న డి ఎ లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పెన్షనర్లకు సంబంధించిన పి పి ఓ కాపీలోని వివరాలు సరిచూసుకొని నామిని జనన తేదీ ఇంటి పేర్లు తేడాలుంటే వెంటనే సంబంధిత అధికారుల ద్వారా సరి చేసుకోవాలని కోరారు. ఆదాయపు పన్నుకు సంబంధించి పాత కొత్త విధానాలు వివరించి పాత విధానం అవసరమైన సభ్యులు తగు పోఫార్మా పూర్తిచేసి ఈ నెల 15వ తేదీ లోపల సబ్ ట్రెజరీ కార్యాలయానికి అందించాలని తెలిపారు.అనంతరం సహ అధ్యక్షుడు రత్నారెడ్డి మాట్లాడుతూ పెంచిన డిఎ 12వ పిఆర్సి జీవ గురించి తెలిపారు.సీనియర్ సభ్యులు ఎంఈఓ సుబ్బరాజు శెట్టి మైసూర్ నుంచి వీడియో కాల్ ద్వారా పెన్షనర్లకు సంబంధించి విషయాలు తెలిపారు. అనంతరం ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు గురుమూర్తి, మాట్లాడుతూ...80 సంవత్సరాలు నిండిన సభ్యులు కూడా ఈ ఫైలింగ్ చేయించు కోవాలన్నారు.వాటికి ఏదైనా కావలసి ఉంటే ఈ ఫైలింగ్ ద్వారా మనం అందరం కట్టిన డబ్బు తిరిగి తెప్పించుకోవచ్చునని మీ జీతభత్యాలు ఆదాయ పన్ను వాటిపై అవగాహన కల్పించారు.

గాయపడిన నాయకుల కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర - పుంగనూరు:-టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటన నేపథ్యంలో పోలీసులకు టిడిపి సభ్యులకు జరిగిన ఘర్షణలో గాయపడిన టిడిపి కార్యకర్తలు మదనపల్లె పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని వారి కుటుంబ సభ్యులను అలాగే దాడి ఘటనలో అరెస్టు అయిన వారిని పుంగనూరు పోలీస్ స్టేషన్లో టిడిపి బృందం మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాలవ శ్రీనివాసులు పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని మాజీ శాసనసభ్యులు చంగల్ రాయులు సాజన్ భాష రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ గంట నరహరి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి బృందం మాట్లాడుతూ గాయపడిన కార్యకర్త గాని అరెస్ట్ అయిన కార్యకర్త కుటుంబ సభ్యులు గానీ ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని పార్టీ అధిష్టానం ఎల్లప్పుడూ మీ కుటుంబాలకు అండగా ఉంటాయని ఎప్పటికప్పుడు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మీ సమస్యలపై మాట్లాడుతున్నారన్నారు. అరెస్టు అయిన ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానం బెయిల్ తీసి ఇవ్వడం జరుగుతుందన్నారు. జైలునుండి విడుదల అయిన తర్వాత అందరితో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కలిసి మాట్లాడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు. పాల్గొన్నారు.

వైభవంగా ఆడికృత్తిక ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం 102 ఈ రామి రెడ్డి గారి పల్లె సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో సోమవారం ఆడికృత్తిక మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఉదయం గణపతి పూజ కలశ స్థాపన నిర్వహించి ధ్వజారోహణం జరిపారు. మధ్యాహ్నం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి రాజుల పల్లెకు చెందిన వెంకటేశ్వర కళాంజలి భజన బృందం,భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోడూరు సుబ్రహ్మణ్యం(మణి స్వామి) వాసుదేవ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు గీత, కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, మాట్లాడుతూ ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 26,000 వేల రూపాయలు కనిసవేతనం అమలుచేయాలని ,పని భారం తగించి,వేతనంతో కూడిన సెలవులను ఇవ్వాలి , ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కనీస వేతనలు ఇవ్వకుండా గత 18 సంవత్సరాలుగగా ఆశావర్కర్ల ఉసురు పోసుకుంట్టున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు ,అధికారంలోకి వచ్చిన వై సీ పీ ప్రభుత్వం ముఖ్యమంత్రి మహిళా లకు అండగా ఉంటామని, మహిళా కార్మికుల కుటుంబాలు ఆదుకుంటానని చెప్పి కనీసం మహిళలు యొక్క సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు, రోజు ఒకపక్క ఆశా కార్మికుల జీతాలు పెరగకుండా నిత్యవసర ధరలు పెరుగుతున్న కుటుంబ పోషించడం భారంగా మారుతున్నది, గ్రామస్థాయిలో ఈరోజు ఆరోగ్య కార్యకర్తలుగా ప్రతి ఇంటిలో ఉన్నటువంటి గర్భవతి మొదలుకొని సామాన్య జ్వరం వరకు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారు ఈరోజు వైద్య రంగంలో ఆశా కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారు, వాళ్లకి ప్రతి నెల కూడా జీతాలు సక్రంగా పడకుండా రెండు ఇన్స్టాల్మెంటులో ప్రతినెల జీతాలు వేస్తున్నారు వాళ్లకి ఇచ్చే జీతాలు టి ఏ డి ఏలకు సరిపోవడం లేదు ,రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ఆశలకు వర్తింప చేయాలి ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ లో సక్రమంగా పనిచేయడం లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ,ఆశాలకు ప్రభుత్వం ఉద్యోగులకు సమానంగా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తారు .లేని పక్షంలో చలో విజయవాడకు పిలిపిస్తామని హెచ్చరించారు ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి విమర్శించారు .వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసి వస్తుందని హెచ్చరించారు .ఆశ కార్యకర్తలు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు ఆశల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్దయెత్తున ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు .

నేత కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: నేత కార్మికులు ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆప్కో వారు ఏర్పాటు చేసిన స్టాల్ ను జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం స్టార్ లో దుస్తులను పరిశీలించి అమ్మకాలు గురించి ప్రశ్నించారు. చేనేత రంగానికి చెందిన పలువురు నాయకులు అధికారులతో కలిసి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల చేనేత సంఘాల ప్రెసిడెంట్ పండరీనాథ్, సెక్రటరీ షణ్ముఖ వర్మ, డిసిసిబి మాజీ డైరెక్టర్ బాలాజీ లతోపాటు పలువురు అధికారులు, అనధికారులు మహిళలు పాల్గొన్నారు.

చోరీ నిందితుడికి జైలు శిక్ష ఖరారు

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలో రెండు ద్విచక్ర వాహనాలు చోరీ చేసిన కేసులో అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన సుధాకర్ కుమారుడు పి హేమంత్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రెండు ద్విచక్ర వాహనాలు పుంగనూరు పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా నిందితున్ని కోర్టులో హాజరుపరచగా జూనియర్ సివిల్ జడ్జి సింధు నిందితునికి ఒక్కొక్క ద్విచక్ర వాహనం కింద ఎనిమిది నెలలు జై శిక్ష విధించడం జరిగింది.

వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-పుంగనూరు:-రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఎల్ ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ప్రాంతం నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ టోర్నమెంటులో పాండిచ్చేరి బెంగళూరు చెన్నై ప్రాంతాల నుండి క్రీడాకారులు టీములుగా వచ్చి ఈ టోర్నమెంట్లో పాల్గొనడం జరిగింది . గత రెండు రోజులుగా వాలీబాల్ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహంగా ముందుకు సాగింది. ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి 50 వేల రూపాయలు పాండిచ్చేరి టీం రెండో బహుమతిగా 30000 రూపాయలు బెంగళూరు టీం మూడవ బహుమతి 20000 రూపాయలు చెన్నై టీం నాలుగవ బహుమతి 15000 రూపాయలు పుంగనూరు బిఎంఎస్ క్లబ్ టీం గెలుచుకోవడం జరిగింది. వీరికి సోమవారం రోజున పిఎల్ ఆర్ కుటుంబానికి అత్యంత ఆత్మీయుడు పక్రుద్దీన్ షరీఫ్ కాశ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా క్రీడా పోటీల్లో ప్రోత్సహించడం జరుగుతున్నదన్నారు. క్రీడాకారులు కూడా క్రీడలతోపాటు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతరంగాల్లో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష కౌన్సిలర్ అమ్ము బిఎంఎస్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ సీనియర్ క్రీడాకారులు గణేష్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు,చిన్నారులకు ఇంద్రధనస్సు సంపూర్ణ ఆరోగ్య రక్షణ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:-5 సంవత్సరాలలోపు పిల్లలు గర్భిణీలకు టీకాలతో రోగ నిరోధక శక్తి అందించడమే మిషన్ ఇంద్రధనస్సు లక్ష్యమని వైద్య అధికారిణి జానకిరావు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు ఇందిరమ్మ కాలనీలో సోమవారం మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని సర్పంచ్ ఎస్. ఏ షుకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య సంరక్షణ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి గర్భవతులు 5 సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి టీకాలు వేసి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇంద్రధనస్సును ఈనెల 12వ తేదీ వరకు తిరిగి సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు అక్టోబర్ 9 నుండి 14 వరకు మూడు విడతల్లో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శారద ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ

విశాలాంధ్ర- పలమనేరు :పుంగనూరు ఘటనకు సంబంధించి తెలుగుదేశం పార్టీ నేతలపై పోలీసుల అక్రమంగా కేసులు బనాయించడాన్ని ఖండిస్తూ పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి నల్ల బ్యాడ్జిలు ధరించి శాంతియుతంగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతును నొక్కడమే పనిగా పెట్టుకుని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి పల్లె, గంగవరం, పెద్ద పంజాణి,పలమనేరు రూరల్ పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, నాగరాజు రెడ్డి మరియు నాయకులు ఖాజాపీర్, గిరిబాబు, నాగరాజు,గణేష్, గిరిధర్,రామూర్తి, భరత్, వెంకటముని, మురళి,మదన్, శ్రీధర్,లోకేష్,శీను, సుబ్బు వెంకటరమణ, ప్రమీల, వీరప్ప, అమనుల్లా, సుధాకర్, నదీమ్ పాల్గొన్నారు.

బీడు భూములలో పంటల కోసం ఉలవల పంపిణీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండల పరిది లో ఎవరైనా రైతులు పంటలు సాగు చేయకుండా ఉన్నటి వంటి వారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ యొక్క బీడు భూముల లో ఉలవల పంటలు సాగుచేయదానికి సబ్సిడీ ధరతో రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు అందుబాటు లో ఉంచారు. అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రంలో అధికారులు ను సంప్రదించాలని అధికారులు కోరారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం

విశాలాంధ్ర- సత్యవేడు:బిడ్డకు సమతుల్య ఆహారం అందాలంటే తల్లిపాలే శ్రేయస్కరమని సత్యవేడు మండలం పెద్దఈటిపాకం గ్రామ సర్పంచ్ రూబెన్ చెప్పారు.తల్లి పాలు వారోత్సవాలు భాగంగా సోమవారం రాచపాలెం అంగన్వాడి కేంద్రంలో తల్లి పాలు ప్రాముఖ్యతపై జరిగిన కార్యక్రమంలో ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రూబెన్ మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు ఇవ్వ దం తప్పనిసరి అన్నారు.అయితే ప్రస్తుతం కొంతమంది తల్లులు తల్లిపాలు కన్నా పోత పాలుకే ప్రధాన ఇవ్వడం ఆందోళన కలిగిస్తుందన్నారు.

తిరుమల వెంకన్నకు రూ.5.11 కోట్ల విరాళం

విశాలాంధ్ర - తిరుమల : చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్ రెడ్డి నేతృత్వంలో తొమ్మిది మంది దాతలు కలిసి టీటీడీకి రూ.5.11 కోట్లు విరాళం అందించారు. దాతలు ఈ మొత్తానికి సంబంధించిన డీడీని సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డికి అందజేశారు. చెన్నై టి.నగర్‌లోని వెంకటనారాయణ రోడ్‌లో ప్రస్తుతం ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణ కోసం స్థలం కొనుగోలుకు ఈ మొత్తాన్ని అందించారు. ఈ ఆలయానికి ఆనుకుని ఉన్న రూ.35 కోట్ల విలువైన 5.5 గ్రౌండ్ల స్థలాన్ని చెన్నై స్థానిక సలహామండలి గుర్తించింది. ఈ స్థలం కొనుగోలుకు గతంలో కొంతమంది దాతలు 8,15,15,002 రూపాయలను విరాళంగా అందించారు. ప్రస్తుతం విరాళం అందించిన దాతలు ర్యాపిడ్‌కేర్ గ్రూపు రూ.1.50 కోట్లు, కోయంబత్తూరుకు చెందిన వెంకట సుబ్రహ్మణ్యం, నాగరాజన్, సిఆర్ కన్స్ట్రక్షన్ వారు ఒక్కొక్కరు కోటి రూపాయలు, శరణ్, శెంబగమూర్తి ఒక్కొక్కరు 20 లక్షలు, నరేష్ సుబ్రహ్మణ్యం,బలహా కెమికల్స్(పి) లిమిటెడ్ వారు ఒక్కొక్కరు రూ.10లక్షలు, నీలాద్రి ప్యాకింగ్స్ రూ.1లక్ష రూపాయలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

రోజా..నోరు అదుపులో పెట్టుకోవాలి

రాష్ట్ర తెలుగు మహిళ ఐటీడీపీ అధికార ప్రతినిధి ఉండవల్లి అనూష

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: వైసీపీ అక్రమాలను ప్రశ్నించినందుకు కేసులు పెట్టి, ప్రస్తుతం పుత్తూరు కోర్టుకు వాయిదా మీద హాజరైనట్లు ఆమె తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ బకాసురాలు అనే పేరుకు మంత్రి రోజా సరిగ్గా సరిపోతారని త్వరలో నగిరి నియోజకవర్గ ఓటర్లు ఊరికించి ఊరికించి కొడతారని తెలిపారు. మంత్రి రోజా నీతిమంతురాలు అయితే నాలుగేళ్లలో ఎంత అవినీతి చేయకపోతే కొండంతల ఆస్తులు కూడా పెట్టారని. దీనికి సమాధానం చెప్పాలని ఆమె అన్నారు.నగిరి నియోజవర్గం మంత్రి రోజా ఇసుక, మట్టి కు దందా లకు నిలయంగా మారిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా బీసీ సెల్ గౌర అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి పుత్తూరు మండల నాయకులు ఏలైయరెడ్డి రాయల్ గోపి తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర - తిరుపతి: పని భారం తగ్గించి వేతనాలతో కూడిన సెలవులను ప్రకటించాలని కోరుతూ ఈరోజు చిత్తూర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గీతా సుజాత అధ్యక్షతన జరిగిందిజయప్రదం చేయండి.ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, డిమాండ్ చేశారు. ఆశల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయుసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు, ఆశా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చందా మరి గీత కోశాధికారి మాధవి, ఏ ఐ టి యు సి చిత్తూర్ పట్టణ కార్యదర్శి సత్యమూర్తి నాయకులు చంద్ర రమాదేవి, ఆశా జిల్లా నాయకులు మమతా రూపా సలీనా షీబా ఉషారాణి కోకిల నీరజ హంస పవిత్ర, రుక్మిని గౌరి, బ్యులు,సుశీల ఆశా కార్యకర్తల పాల్గొన్నారు.

కేంద్రాల్లో విజిలెన్స్ తనిఖీలు

విశాలాంధ్ర- వెదురుకుప్పం:జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సోమవారం విజయపురం మండలంలోని కోసల నగరం అంగన్వాడీ కేంద్రం, వెదురుకుప్పం మండలంలోని వెదురుకుప్పం అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సరఫరా పై లబ్ధిదారులను అరా తీశారు. లబ్ధిదారులయిన ,గర్భవతులు, బాలింతలు తో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందించే పోషకాహార కిట్ లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే పౌష్టికాహారం ను పరిశీలించారు. వీటిపై పరిశీలన నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని విజిలెన్స్ అధికారులు చెప్పారు.వెదురుకుప్పం లో తిరుపతి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె. ఈశ్వర్ రెడ్డి,కర్వేటినగరం సీడీపీఓ పద్మసునంద,సూపర్వైసర్ భారతి,అంగన్వాడీ కార్యకర్త జయసుధ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

షాది మహల్ కోసం స్థల పరిశీలన

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని పెద్ద ఉప్పరపల్లి లో కొన్ని రోజుల గా మైనార్టీలు ఎదుచూస్తున్న షాది మహల్ నిర్మాణం కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవ తీసుకుని మంజూరు చేశారు. ఈ క్రమంలో స్థానిక వైకాపా మండల అధ్యక్షుడు గంగాధర రాయల్, గ్రామ ముస్లిం మైనారిటీలకు చెందిన సభ్యులు గణపతి కలసి స్థల పరిశీలించారు. త్వరలో నే నిర్మాణం పనులు ప్రారంభం చేస్తామని వారు తెలిపారు.

పిల్లల ప్రగతికి శ్రీనివాసులు కృషి ఎనలేనిది:ఎంఈవో

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల పంచాయితీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పి. రెడ్డివారిపల్లె నందు సోమవారం ఇటీవల బదిలీపై కాణిపాకం ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా వెళ్లిన ఎం. శ్రీనివాసులు ను ఉపాధ్యాయ రాలు రేఖ మరియు స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రుశేంద్రబాబు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, పిల్లల ప్రగతికి శ్రీనివాసులు చేసిన కృషిని కొనియాడారు. ఈవో కుసుమకుమారి మాట్లాడుతూ 11 సంవత్సరాల ఆరు నెలలు ఈ పాఠశాలలో పనిచేసే విద్యార్థులకు మంచి విద్యను అందించాడని అన్నారు. మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు మాకు సోదరులతో సమానమని చెప్తూ వారి అన్నగారైన మాజీ సమితి సభ్యులు రామ్మూర్తి రెడ్డి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మండల వైసీపీ నాయకులు టేరిన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు మరమ్మతులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ భాస్కరరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఏకాంబరం, కిషోర్ రెడ్డి, మధు,హేమలత మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన జానపద గీతాలాపన

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు సంతపేటలోని పి ఎం సి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయురాలు శ్వేదవతి అధ్యక్షతన మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే పాఠశాల విద్యార్థులకు జానపద గీతాలాపన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆనాటి పల్లె ప్రజలు వ్యవసాయపనులు చేసే టప్పుడు జానపద కళారూపాల పాటలతో శ్రమైక జీవన సౌందర్యం పొందే వారిని పల్లెల్లో పండుగలలో, పెళ్లిళ్లలో, పేరంటాళ్లలో ఆడువారు అలవోకగా పాటలు పాడేవారు అలా పల్లెల్లో జనాల మధ్యలో పుట్టినవిజానపద పాటలు అని మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రంగాని సహదేవ నాయుడు, కలకట రెడ్డెప్ప లు తెలిపారు . ఈ సందర్భంగా చదువు పైన ,ఆరోగ్య, పరిశుభ్రత పైన, తల్లి ప్రేమ తత్వాన్ని గురించి పాటలు పాడి పాఠశాల విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో గాయకులు పూసల నరసింహులు, విశ్వేశ్వర పిళ్లై ఉపాధ్యాయులు మోహన్ విశ్రాంత ఉపాధ్యాయులు పుష్ప మనోహర్ , సమాజ సేవకులు అనంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గగన తారాలోకానికి గద్దర్

విశాలాంధ్ర- పలమనేరు :జానపద విప్లవ సాహిత్య దిగ్గజం గద్దర్ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో హనుమాజీపేట గ్రామంలో 1949 జూన్ 5న జన్మించారు. ఆయన మరణం తెలుగు భాషా సాహిత్యానికి తీరని లోటు అని తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హేమ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గొంతుకగ వాస్తవికతను ప్రతిబింబించేలా పాటలు పాడి ప్రజలలో చైతన్యాన్ని నింపే విప్లవ కవిగా పేరుగాంచాడు. ఇతని మరణం తెలుగు సాహితీ ప్రపంచానికి తీరని లోటు అని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలహారం వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, శేఖర్, మదన్, ఆంజనేయులు,పుర ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా చేనేత కార్మికుల దినోత్సవం

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ సమీపంలోని బొమ్మ దొడ్డి గ్రామంలో ఉన్న చేనేత కార్మికులైన రూపవతి, విమల వారిని పట్టణ బిజెపి అధ్యక్షులు అబ్బూరి తాతయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన కాలంలో చేనేత కార్మికులకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూజలు చేసి అనంతరం ఆయన చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలోశివాలయం మాజీ చైర్ పర్సన్ అబ్బూరి రమాదేవి, బిజెపి పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య, శ్రీరాములు,ఆంజనేయులు అలేఖ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నాటక రంగ అవార్డు గ్రహీత మృతి

విశాలాంధ్ర -చిత్తూరు : రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్, రాష్ట్ర స్థాయి నాటక రంగ అవార్డు గ్రహీత కేయం బాలరాజు మృతి చెందారు. సోమవారం చిత్తూరు నగరంలోని మురుకంబట్టు బైపాస్ రోడ్ లోని ఇంద్రమ్మ కాలనీ వద్ద ఆయన స్కూటర్ లో వెళ్తుండగా లారీ డీకొంది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈయన చిత్తూరు ప్రభుత్వ కన్న జూనియర్ కళాశాలలో, ఐరాల జూనియర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసే పదవి విరమణ పొందారు. ఈయన ప్రముఖ రచయిత,కళాకారుడు, చిత్రకారుడు, కార్టూనిస్ట్, నటుడుగా, చిత్తూరు జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మరణం పట్ల పలువు సంతాన వ్యక్తం చేశారు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న జాతీయ బీసీ కమిషన్ చైర్ పర్సన్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనా ర్థం ఆలయానికి చేరు కున్న జాతీయ బీసీ కమిషన్ చైర్ పర్సన్ హన్స్ రాజ్ గంగారం ఆహిర్ కి ఆలయ సూరింటెండెంట్ శేషగిరి స్వాగతం పలికారు.చైర్ పర్సన్ ముందుగా ఆలయ ధ్వజ స్తంభమునకు మొక్కిన అనంతరం శ్రీ పద్మా వతి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వ చనం పలకగా ఆలయ సూపరింటెండెంట్ తీర్థ ప్రసాదాలు అందిం చారు.వీరివెంటమాజీ టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి ఉన్నారు.

బాధలు వింటూ ...బాధ్యత తీసుకుంటూ

------ గడప గడపకు మీ హర్షిత్ రెడ్డి -----

విశాలాంధ్ర - రామచంద్రాపురం : చెవిరెడ్డి హర్షిత రెడ్డికి హారతులతో ఘన స్వాగతం పలికిన పల్లె ప్రజలు ప్రతి గడపలో సంక్షేమాన్ని వివరి స్తూ.. అభివృద్ధి పనులు గురించి వివరించడమే కాదు.. వారి బాధలు తెలుసుకుని బాధ్యత తీసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల పల్లె ప్రజలు విశేష ఆదరణ చూపిస్తున్నారు. మండలంలోని గణేశ్వరపురం గ్రామం, హరిజన వాడ, గిరిజన కాలనీ, కన్నికాపురం గ్రామాల్లో సోమవారం గడప గడపకు మీ హర్షిత్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామ ంలో ప్రజలు పూల వర్షం కురిపించి అడుగడుగునా హారతి పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని ఆత్మీయంగా పలకరించి స్థానిక సమస్యలు, వ్యక్తి గత సమస్యలను పంచుకు న్నారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డని తిరిగి ఆయనను ముఖ్య మంత్రిని చెయ్యాలని అలాగే తన అన్నయ్య మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే గా గెలిప ంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి జడ్పిటిసి వల్లేటి ఢిల్లీ రాణి, డివిజనల్ అధ్యక్షుడు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, తిరుమణ్యం గిరిధర్ రెడ్డి,కొక్కంటి భీకిరెడ్డి,వల్లేటి భాను కుమార్ రెడ్డి, గణపతి నాయుడు, కోటి భాస్కర్ నాయుడు, కందలబాబు నా యుడు, మోదుగ పాళ్యం యశ్వంత్ రెడ్డి, పురుషోత్తం నాయుడు,నెల్లేపల్లి వెంక టేష్,దావాల మురళి, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, ఆర్ ఐ కృష్ణమ్మ,వి ఆర్ ఓ ధనుం జయ వర్మ, గ్రామ, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే దాడులు చేస్తారా : కొట్టే హేమంత్ రాయల్

విశాలాంధ్ర - తిరుపతి: రూయ హాస్పిటల్ విద్యార్థి నాయకుడు మల్లి కారర్జునని పరామర్శించిన టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టె హేమంత్ రాయల్ గత కొద్దీ రోజుల గా యూనివర్సిటీ మాస్టర్ ప్లాన్ రోడ్లను వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ లో అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో అనేక దసలా వారి ఉద్యమాలు నిర్వహిస్తూ ఉంటే అధి కార పార్టీకి చెందిన కొంతమంది విద్యార్థి నాయకులుగా చెలామణి అవు తున్న వారు యూనివర్సిటీ సంక్షేమం కోసం, పర్యావరణ పరిరక్షణ, మహిళా విద్యార్థుల రక్షణ కోసం ఈ మాస్టర్ ప్లాన్ రోడ్లను వ్యతిరేకం చేస్తున్న మల్లి కార్జున, శివనాయక్‌ని నిన్న రాత్రి కొంత మంది వ్యక్తులు ఫోన్ చేసి మాట్లాడాలని రమ్మని మద్యం మత్తులో విచక్షణ రహితంగా వారి పైన దాడి చేసి గాయాలు పాలు చేయడాని టిఎన్ఎస్ఎఫ్ గా తీవ్ర ంగా ఖండ స్తుందని ,యూనివర్సిటీ రక్షణ కోసం ఎంత దూరం అయినా వెళ్ళతా మణి తెలియ చేసారు వారిపై దాడి చేసిన వారిని వెంటనే కఠి నంగా శిక్షించాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు టిఎన్ఎ స్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, రాష్ట్ర కార్యనిర్వా హక కార్య దర్శి ఆర్కే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతులకు నవధాన్యాలు కిట్లు పంపిణీ



విశాలాంధ్ర - రామచంద్రాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని దళిత రైతులకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ మునిరత్నం, సమన్వయంతో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చంద్రగిరి వైయస్సార్ పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా నవధాన్యాలు కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోఎంటీలుమల్లికార్జున్,స్వామికొండయ్య,యూనిట్ఇన్చార్జిలు,ఐసిఆర్పిలు, దళిత రైతులు పాల్గొన్నారు.

పిఎఫ్ డబ్బులు స్వాహా చేసిన వారిపై చర్యలుతీసుకోవాలి

- ఏఐటీయూసీ

విశాలాంధ్ర - తిరుపతి: సోమ వారం గ్రీవెన్ సెల్ సంద ర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి శ్రీకాళ హస్తి ని యోజకవర్గ ప్రధాన కార్య దర్శి వైయస్ మణి మాట్లాడుతూ 20 నెలలకు పైగా రేణిగుంట గ్రామ పంచాయతీ కార్మికుల పిఎఫ్ డబ్బులు కట్ చేసి అకౌంట్లో జమ చేయ కుండా నిధులను దుర్వినియోగం చేశా రని వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని అందుకోసం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసు కునేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి అని ఆయ న అన్నారు.అలాగే ఈఓపిఆర్డీకి. సర్పంచ్‌కి ఇప్ప టికే తెలియ జేసిన ఎలాంటి చర్యలు తీసు కోలేదని ఆయన విమర్శించారు .కనుక 20 నెల లు పిఎఫ్ డబ్బు కట్ చేసి కార్మికుల అకౌంట్లో జమ చేయని వారిపై అధికారులు చర్యలు కోరుతూ ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తు న్నామని వారు తెలిపారుఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి. కార్తీక్.రజాక్. సెల్వా.తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు 'ఆత్మీయ పలకరింపు'



విశాలాంధ్ర -తిరుపతి రూరల్: ఒక వైపు జగనన్న సంక్షేమ పథకాలు.. మరోవైపు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు.. వెరసి చెర్లోపల్లి గ్రామ పంచాయతీ రూపు మార్చేస్తోంది.. అక్కడి సర్పంచ్ బొల్లినేని సుభాషిణి శుభగిరి నాయుడులు పంచాయతీ ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమ ంలో సోమవారం గడప గడపకు వచ్చిన చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీని ప్రతి గడపలో ఆత్మీయంగా పలకరించారు.

ఎస్ఎస్ఆర్- 2024 సర్వేలో బిఎల్ఓలు కీలకం

బిఎల్ఓలు రిజిస్టర్ నిర్వహణ ప్రధానం: జేసి

విశాలాంధ్ర - తిరుపతి: సచివాలయ ఉద్యోగులు బిఎల్ఓలుగా వున్నారు గత ఎన్నికల అనుభవం లేనికారణంగా బి ఎల్ఓలు బి ఎల్ ఓ హాండ్ బుక్ చదవాలి , ఆమేరకు విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ ఆదేశించారు. సోమవారం మధ్యా హ్నం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని మండలాల తహశీల్దార్లు, డి టి లతో, బూత్ లేవల్ అధికారులతో వర్చువల్ విధానంలో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. జేసి మాట్లాడు తూ ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు తప్పనసరి ఎప్పటి కప్పుడు జారీ చేసే సూచనలు పాటించాలని అన్నారు. ప్రస్తుతం ఎస్ ఎస్ ఆర్ -2024 (ప్రత్యేక ఓటర్ల సవరణ- 2024) ఇంటింటి సర్వే జరుగుతున్నది, బిఎల్ఓలు ప్రతి కుటుంబం తిరగాలన్నారు. ఈ సారి మొదటి సారిగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు చిన్న పొరపాటు కు తావివ్వకుండా చూడాలని అన్నారు. ఎన్నికల వెబ్ సైట్ పనిచేయ కున్నా మాన్యువల్ రిజిస్టర్ నిర్వహించాలి, బిఎల్ఓ మాన్యువల్ అనేది ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ లో వుందని అన్నారు. సచివాలయ ఉద్యోగులు విద్యావంతులు అలసత్వం వద్దు పొరపాటు జరిగితే ఎన్నికల కమిషన్ చర్యలు తీవ్రంగా ఉంటాయి అన్నారు. ప్రతి ఫారంకు సంబంధిత వ్యక్తి లేదా ఆ కుటుంబ సభ్యుల సంత కాలు తప్పనిసరి అన్నారు. ఇంటింటి పర్యటనలో డోర్ నెంబర్లు ఓట రు కార్డులో వుండే విధంగా చూడాలని అన్నారు. చనిపోయిన వారి తొలగింపు, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగేలా చూడడం చేయాలన్నారు. ప్రతి కొత్త ఓటరు నమోదు, తొలగింపు ఫారంలలో వారికి సంబంధించి సంతకాలు ఆధారాలు వుండాలి, ప్రతి ఒక్క ఓటరుకు ఒకఫైల్ ఏర్పాటు కావాలని అన్నారు. ఒకే డోర్ నంబరుపై పదుల సంఖ్యలో ఉన్న ఓట్లు పరిశీలన సరిచేయడం, గత నెల 21 నుంచి ప్రారంభమైన సర్వే ఈ నెల 21 వరకు ఇంటింటికీ బూత్ లెవల్ అధికా రులు పూర్తి చేయాలి , సమగ్ర ఓటరు సర్వే ప్రధానమన్నారు. నియోజకవర్గం మారినా, ఓటరు జాబితాలో పేర్లు లేకపో యినా, తప్పులున్నా సరిచేయాలి అన్నారు. మీతో పాటు వాలింటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ సర్వేలో కనపడకూడదు, బిఎల్ఓ లతో సహకరించండి మీరు సర్వే వెళ్ళేటప్పుడు వారికి తెలియజ ేయండన్నారు. ఈ సమీక్షలో డిఆర్ఓ కోదండ రామిరెడ్డి పలు సూచన లుచేశారు. బిఎల్ఓలు తిరగడం లేదని పలు చోట్ల ఫిర్యా దులు వస్తున్నాయి, ఎన్నికల కమిషన్ సూచనలు పాటించండి అన్నా రు. ఫారం 6 కొత్త ఓటరు నమోదు, 7 తొలగింపులకు, 8 మార్పు లు చేర్పులకు ఉపయోగించాలన్నారు. ఎన్నికల తహశీల్దార్ సురేష్, మండలాల నుండి ఎన్నికల విధుల అధికారులు పాల్గొన్నారు.

9, 10వ తేదీలలో డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో మహా మేధావులతో మనోవికాస శిక్షణాతరగతులు

- డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - తిరుపతి : మెగా ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాప కుడు, ప్రముఖ మనోవికాస నిపుణుడు డాక్టర్ గంప నాగేశ్వ రరావు మద్దతుతో, డాలర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈనెల 9, 10వ తేదీలలో స్థానిక మహతి ఆడిటోరియంలో మహా మేధా వులు, 30 మంది ప్రముఖ విద్యావంతులచే చంద్రగిరి, తిరుపతి యు వతీ యువకులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు ఎటు వంటి ప్రవేశ ఫీజు లేకుండా ఉచితంగా నిర్వహించబడతాయని డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మెన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం స్థానిక ప్రకాశం రోడ్డులోని డాలర్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. యువ కులు చెడు మార్గాన్ని ఎంచుకోకుండా రాష్ట్రంలోనే నగర పేరు ప్రఖ్యాతలను కీర్తింప చేసేలా అభివృద్ధి పథంలో వెళ్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, ఇంటర్మీడియట్ చదివే యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యావంతుల ప్రసంగం ద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలని కోరారు. మెగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్న శేఖర్ మాట్లాడుతూ నగరంలోని యువతీ యువకులు మంచి మార్గంలో ఉండాలని ఆలోచనతో ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చులను మొత్తం డాలర్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ దివాకర్ రెడ్డి భరిస్తానని ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని కృతజ్ఞతలు తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులు ఉచితంగా భోజన, నీటి వసతి కూడా ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ తహరునిస బేగం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణిలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ప్రజా ప్రగతి ట్రస్ట్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు సోమవా రం తో ఘనంగా ముగిసాయి. ప్రతి తల్లి ఆరు నెలలు శిశువుకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, అప్పుడు ఆ బిడ్డ ఆరోగ్యంగా ఎదుగు తాడని, తల్లిపాల ఆవశ్య కతపై పిల్లల తల్లులకు, గర్భిణి స్త్రీలకు వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. శ్రీకాళ హస్తి రూరల్ మండలం అంగ న్వాడి కేంద్రాల్లో ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వేడం సర్పంచి బాల్‌రెడ్డి, అంగన్వాడి సూపర్ వైజర్ రేవతి, అంగన్వాడీ టీచర్లు కళావతి, రామ తులసి, పద్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ధరించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నారాయణవనం: సత్యవేడు నియోజకవర్గం నారాయ ణవనం మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజల ందరికీ శుభాకాంక్షలు తెలియజేసి ప్లకార్డులు పట్టుకొని నారాయణవనం తహసి ల్దార్ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేయడం జరిగింది.అనంతరం సొరకాయల స్వామి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ...దేశంలో అతిపెద్ద రెండో రంగమైన చేనేత రంగం కు జగనన్న చేనేత నాలుగో విడత చెక్కుని పంపిణీ చేశారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల కష్టాన్ని గుర్తించి ఆయన ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు అన్ని రంగంలోనూ తోడుంటూ ప్రజలకు కావాల్సిన సదుపా యాలని చేస్తున్నారని ఆయన వివరించారు.అనంతరం చేనేత వస్త్రాలను ధరించి విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని చేనేత రంగాన్ని ఆదరిం చాలని ఆయనఅన్నారు.ఈకార్యక్రమంలో చేనేత కార్మికులు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,మండల కన్వీనర్ సొరకాయలు,ఎంపీపీ దివాకర్ రెడ్డి,వైయ స్ఆర్సీపీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

భక్తులకు సర్వదర్శనం కల్పిస్తాం

శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ దేవాల యమైన విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామి అలాగే నారద పుష్కరిణిలో ఆడికృతిక మహో త్సవం పురస్కరించుకొని శ్రీకాళ హస్తి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివా సులు, ఆలయ ఇఓ సాగర్ బాబు, డి.ఎస్.పి భీమారావు పరిశీలన చేశా రు. ఈనెల 8వ తేదీన భరణి, 9వ తేదీన కృత్తిక సందర్భంగా భక్తులు విజ్ఞానగిరికి కుమార్ స్వామిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారు. సుమారు 50 వేల మంది భక్తులు దర్శించు కోనున్న నేపథ్యంలో విజ్ఞానగిరిపై దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి, తాగునీటి సౌకర్యం కల్పన చేశారు. అలాగే వీఐపీ లకు ప్రత్యేక ద్వారం ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈఓ కేవీ సాగర్ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలన చేశారు. నారద పుష్కరిణి లో తలనీలలో సమర్పి ంచే భక్తులు స్నానాలు ఆచరించడానికి స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. ఈ పనులన్నీ దేవస్థానం చైర్మన్ ఈవో సాగర్ బాబు ఇంజనీరింగ్ సిబ్బంది పోలీస్ అధికారులు పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వమని, సర్వదర్శనం జరిగే విధంగా ఏర్పాట్లు చేసినట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఆడికృతి కరోజున అధిక మంది భక్తులు విచ్చేస్తారని, సుమారు 150 మందితో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డి.ఎస్.పి భీమారావు తెలిపారు. ఈ పరిశీలనలో ఆలయ డిఇ శ్రీనివాసులు రెడ్డి, సీఐలు విక్రమ్, అజయ్ కుమార్, దేవస్థానం అధికారులు ఏఈఓ లోకేష్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, దేవస్థాన సిబ్బంది సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి : ఏఐటియుసీ

విశాలాంధ్ర -తిరుపతి: ఆశా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి అనుబంధ సంఘమైన ఆంధ్రప్ర దేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశా కార్మికులు పెద్ద ఎత్తున వినూత్న నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకృష్ణ మాట్లాడుతూ ఆశా కార్మి కుల పై ప్రభుత్వం విపరీతమైన పనిభారాన్ని మోపుతోం దని అధికా రుల వేధింపులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని డిఎంహెచ్ఓ విభజించు పాలించు అన్న రీతిలో కొంతమందిని అక్కున చేర్చుకొని కొంత మందిని వ్యతిరేకిస్తూ రాజకీయాలు చేస్తు న్నారని దీనిపై జిల్లా కలెక్టర్‌కి కంప్లైంట్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇంకా ప్రభుత్వం ఫోన్ యాప్‌లో అప్లోడ్ చేయ డం రికార్డ్స్ రాయ డం ఒకే పనిని రెండుసార్లు చేస్తున్నారని ఆశా కార్మికులకు కనీస వేత నం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా జీతం తో కూడుకున్న మెడికల్ లీవ్ లు ,లీవులు ఇవ్వా లని పనిభారం తగ్గించాలని ఖాళీలను భర్తీ చేయా లని 16 సమ స్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగం గా జరిగే ఈ కార్యక్రమానికి అధికారులు ఎప్పటికైనా ఆశ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలన్నారు .ఇంకా ఈ కార్యక్ర మంలో ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సర్దార్ శివ, చంద్రశేఖర్ రెడ్డి, వైయస్ మణి పాల్గొని ప్రసంగించారు.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాముండేశ్వరి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించింది ఇంకా ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమావతి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేశ్వరి, వాణి,ప్రేమ, మారెమ్మ, ధన,లీలావతి, నవనీత, ప్రమీల,మునెమ్మ, రెడ్డిలత,రేఖ, మల్లెమ్మ,అంజలి,మరియుఆశా కార్మికులు పాల్గొన్నారు.

పాటకు మనిషి రూపం గద్దర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పాటకు మనిషిరూపం గద్దర్ అయితే...గద్దర్‌కి అక్షరరూపం పాట అని పలువురు అన్నారు. ప్రజా యుద్ధ నౌక గుమ్మడి విఠల్ రావు అలి యాస్ గద్దర్ ఆదివారం హైదరాబాదులో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్య ంలో శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో సోమవారం గద్దర్ అభిమానులు, వామపక్ష పార్టీల నేతలు ఆయన సంస్మరణ సభ నిర్వహిం చారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గద్దర్ పాట కాలక్షేప సాధనం కాదని... అది శ్రమజీవుల చైతన్య గీతిక అన్నారు. సమాజం మారాలని... సమాజాన్ని మార్చాలని కోరుకునే వ్యక్తుల్లో గద్దర్ ముందు వరుసలో నిలిచార న్నారు. సమాజంలో ప్రజల్ని నడిపిస్తున్న తాత్విక భావజాలం నుంచి విముక్తం చేయడానికి గద్దర్ ఎంతో కృషి చేశారన్నారు. భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థలో దైవసిద్ధాం తం మనిషిని ఆవరించి ఉందని... మనిషి ఉనికిని తిరస్కరించే ఆ సిద్ధాంతం నుంచి మనిషి విముక్తం కాకుండా సమాజంలో మార్పును తీసుకొని రావడం సాధ్యం కాదన్నారు. గద్దర్ తన పాటల్లో ఈ కర్తవ్యాన్ని నిర్వహించారన్నారు. అజ్ఞానం, భయం, అబద్ధంలోంచి అతి ప్రాచీన మానవుడు సృష్టించుకున్న దేవుణ్ణి స్వార్థ పరశక్తులు వ్యవస్థీకరించి విగ్రహాలను సష్టించి, దేవుడిని సృష్టించిన మనిషినే ఆ దేవునికి బానిసను చేసి తమ పబ్బం గడుపుకుంటూ ఉండడం నేటికీ మనం చూస్తున్నామ న్నారు. శ్రమజీవులకు రాజ్యాధికారాన్ని కోరుకునే ఈ వైనాన్ని గద్దర్ తన పాట ద్వారా బయట పెట్టాడన్నారు. అలాంటి ప్రజా కవి నేడు శాశ్వతంగా దూరం కావడం బాధాకరమన్నారు. గద్దర్ పీడిత వర్గాల గుండెల్లో శాశ్వతంగా ఉంటారన్నారు. గద్దర్ కు ఉమ్మడి చిత్తూరు జిల్లాతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. 90వ దశకం లో శ్రీకాళహస్తి పట్టణంలోని అయ్యలనాడు చెరువులో గద్దర్ సభ నిర్వహించారని అభిమానులు గుర్తు చేసుకున్నారు. 1980వ దశకంతో మదనపల్లెలోని బీటీ కళాశాలలో గద్దర్ నక్సల్బరీ ఒగ్గు కథ చెప్పే సమయంలో కేన్సర్ కారణంగా నోటి రక్తం వచ్చినా లెక్క చేయకుండా ఒగ్గు కథ పూర్తి చేశారన్నారు. గద్దర్ పోరాట పటిమకు ఇదొక నిదర్శన మన్నారు. గద్దర్ తన పాట ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంతో మంది విప్లవకా రులను తయారు చేశాడన్నారు. గద్దర్ తుదిశ్వాస వరకు పీడిత ప్రజల విముక్తి కోసం పని చేశాడన్నారు. అలాంటి వ్యక్తి దూరం కావడం సమాజానికి ముఖ్యంగా పీడిత వర్గాలకు తీరని నష్టమ న్నారు. గద్దర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గంధం కిషోర్, వలిపి శ్రీరాములు, సుదర్శన్, వెంకటేష్, వేణు, సుబ్రహ్మణ్యం, సుమతి, నిర్మల, శ్వేత, షరీఫ్, జనమాల గురవయ్య, కోగిల మణి, కత్తి ధర్మయ్య, కత్తి రవి, రొద్దా గోపి, గంధం మణి, గురవయ్య, పులి శ్రీకాంత్, వెంకటయ్య, సురేష్, గంధం చంద్ర, చెంచురాజు, కాగితాల మధు, చింతా రాజేంద్ర, నాగరాజు, గంధం మురళి, చెంచయ్య, బీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

విద్యుత్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

--- తిరుపతి సిఎండి ఆఫీస్ ముట్టడి ---

విశాలాంధ్ర - తిరుపతి: స్ట్రగుల్ కమిటీ కన్వీనర్ పొన్నా.శివయ్య మాట్లాడుతూ 1)విద్యుత్ ఉద్యోగు లకు 45% శాతం పిట్ మెంట్ పిఆర్సి ఇవ్వాలి. 2)విద్యుత్ కాంట్రా క్ట్ / ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల కురెగ్యులర్ చేసేంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. థర్డ్ పార్టీ విధానం తొలగించి విద్యుత్ సంస్థల ద్వారా యాజ మాన్యం నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లించాలి.3) జేఎల్ఎం గ్రేడ్ 2 ఎనర్జీ అసిస్టెంట్ల వారి కుటుంబంలో చనిపోయిన వారికి కారుణ్య నియమాలు వెంటనే చేపట్టాలన్నారు. ఏపీ ఎస్ఈబీ సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు అయ్యే విధంగా ఆదేశాలు ఇవ్వాలి.4) ఈపీఎఫ్ నుంచి జీపిఎఫ్ గా అందరికీ మార్పు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 5) మెడికల్ అన్ లిమిటెడ్ పాలసీని వెంటనే అమలు చేయాలి 6)వన్ ఇండస్ట్రీస్ వన్ మాస్టర్ స్కేల్ విధానం అమలు చేయాలి7) విద్యుత్ సంస్థల్లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి లేని యెడల డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బండి రామలిం గారెడ్డి. పి.సుదర్శన్ రెడ్డి.వి.సుబ్బిరెడ్డి.కట్ట నాగరాజు. బాలకాసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ.కె.బ్రహ్మా నందారెడ్డి .డిస్కంగౌ"అధ్యక్షులు నాగసుబ్బారెడ్డి. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.రాధ కృష్ణ గంగాధర్. వెంకట్.డిస్కం అధ్యక్షకార్యదర్శి జయమని .సురేష్ఈడేం.లక్ష్మినారాయణ.చంద్రశేఖర్.ఈశ్వరయ్యనారుబోయినరాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంప్యూటర్‌పై అవగాహనే లక్ష్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విద్యార్థులకు కంప్యూటరుపై అవగాహన ఉండాలన్న లక్ష్యంతోనే కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాముల నిర్వహిస్తున్నామని ఎలక్ట్రోస్టీల్ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సురేష్ తెలిపారు. ఎలక్ట్రోస్టీల్ సీఎస్ఆర్ నిధులతో శ్రీకాళహస్తి రూరల్ తొండమనాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 257 మంది విద్యార్థులకు జూన్ 2022 నుంచి ఏప్రిల్ 2023 వరకు కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రాములు నిర్వహించింది. ఈ కంప్యూటర్ లిటరసీ ప్రోగ్రామ్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రాక్టీసుకు ఉపయోగపడే విధంగా పాఠశాలలో కంప్యూటర్ మౌలిక సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. 257 మంది విద్యార్థుల్లో కంప్యూటర్ విద్యలో అసాధారణ ప్రతిభ కనబర్చిన 14 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. దొరైరాజ్, సీనియర్ జనరల్ మేనేజర్ - ఐఆర్ మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలోకి విజయ వం తంగా ప్రయాణించే వీలు కలిగిం చడానికిగాను వారికి కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని తెలి పారు.

విధుల భద్రతకై మహిళా పోలీసులు ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మహిళా పోలీస్‌లు తమ విధుల భద్రతకై శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి ని సోమవారం కలిసి వినతి పత్రాలు సమర్పించి వారి ఆవేద నను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహించె మహిళా పోలీసులు అయిన మాకు సరైన జాబ్ చార్ట్ లేనందున క్షేత్ర స్థాయిలో అనేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రత్యేకమైన లైన్ డిపార్ట్మెంట్ లేనం దున ఎదురుకుంటున్న సమస్యలు గురించి వివరించారు. తమకు హెూం శాఖ మాత్రమే మాతృ శాఖగా కొనసాగిస్తు ఉద్యోగ భద్రత కల్పిస్తు పటిష్ఠమైన మహిళా పోలీసు చట్టం తిసుకురా వాలని, తమ సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసు కు వెల్లవలసినది గా వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రధాన అధ్య క్షురాలు మహా లక్ష్మి, జిల్లా ప్రధాన అధ్యక్షురాలు రత్న మాలిని, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీ లక్ష్మి, జిల్లా ఉప కార్యదర్శిబత్తెమ్మ,చాముండేశ్వరిశ్రీకాళహస్తిసబ్- డివిజన్ మహిళ పోలీసులు అందరూ పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను దరిద్దాం... నేత కార్మికులకు పని కల్పిద్దాం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : చేనేత వస్త్రాలను దరిద్దాం, నేత కార్మికులకు పని కల్పిద్దాం, వారి కుటుంబాలను ఆదుకుందాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ చేనేతకార్మికులు పురవీ ధుల్లో ర్యాలీ చేపట్టారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి, భాస్కర్ పేట లోని చేనేత కార్మికులు అందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చేనేత వస్త్రాలను దరిద్దాం, నేత కార్మికులకు పని కల్పిద్దాం, వారి కుటుంబాలను ఆదుకుందాం, పర్యావరణాన్ని కాపా డుకుందాం, అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భాస్కరపేటలోని సీనియర్ నేత కార్మికుడైన కోస బాలసుబ్రమణ్యం (82) సంవత్సరముల కార్మికుడిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేశ్వర్లు, సజ్జ చంద్రయ్య, సజ్జ శంకరయ్య, సల్ల వెంకటేశ్వర్లు, సల్ల చెన్నయ్య, జగదీశ్వరయ్య, అప్పిని సుధాకర్, చేనేత కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - నారాయణవనం : ప్రకృతి వ్యవసాయము చేయుచున్న షెడ్యూల్డు కులముల రైతులకు పీఎం అజయ్ పథకము క్రింద (జబీన్స్) 2021-22 సంబంధించి,సత్యవేడు నియోజ కవర్గం నారాయణవనం మండలంలో ఎంపికైన రైతులు 379 షెడ్యూల్డు కులముల రైతులకు ఒక్కొక్కరికి రూ.9,500/- విలువచేసే పీఎండ్స్ కిట్స్ , సీడ్ టూ సీడ్ కిట్స్ మరియు కిచెన్ గార్డెన్ కిట్స్ ద్వారా 14 రకాలు విత్తనములు మరియు పనిముట్లను ప్రభుత్వం వారు ఉచితంగా అందిం చనున్నారు. ఇందులో భాగంగా నారాయణవనం మండలములోని శ్రీ సొరకాయల స్వామి వారి సత్రములో సత్యవేడు నియోజకవర్గ శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం వారి చేతుల మీదు 07.08.2023 తేదిన విత్తనములను పంపిణీ ప్రారభించడమైనది. ఈ కార్యక్రమములో కార్యనిర్వా హక సంచాలకులు డాఎం యు. నరసింహులు, మరియు తిరుపతి డీపీఎం , ఆర్ వై ఎస్ ఎస్ మునిరత్నం, ఎంపీపీ.దివాకర్ రెడ్డి, సుదర్శనరెడ్డి, ఏకాంబరం, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా పొన్న మండల లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వన్నె కుల క్షత్రియుల జాతిపిత పొన్న మండల లక్ష్మణ స్వామి వర్మ 154 వ జయంతి వేడుకలను వన్నె రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెళ్లి మండపం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పొన్న మండల లక్ష్మణ స్వామి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు 500 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వన్నె కుల క్షత్రియుల ఆరాధ్య దైవం పొన్న మండల లక్ష్మణస్వామి వర్మ అని, సమాజంలో అన్ని రంగాలలో వెలుకబడి ఉండి అన్ని విధాల నిర్లక్ష్యానికి గురవుతూ, తక్కువ చూపు చూపబడుతున్నారని గుర్తించి చరిత్ర శోధించి బ్రిటీష్ వారికి చరిత్ర వివరించి 13 జూన్ 1929న 271 జీవో ద్వారా అప్పటి ఉమ్మడి మద్రాస్ ప్రాంతంలో తెలుగు మాట్లాడే ప్రాంతంలో వారిని అగ్ని కుల క్షత్రియులు గాను, తమిళం మాట్లాడే తమిళ ప్రాంతాల వారిని వన్నె కుల క్షత్రియులుగా మాత్రమే పిలవాలని, మరే ఇతర పేరుతో పిలవకూడదని జీవో పాస్ చేసి జాతిపితగా కీర్తిఘటిం చారన్నారు. నేటి యువత అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాల న్నారు. వన్నెకుల క్షత్రియులంతా ఐక్యమత్యంతో ముందుకు వెళితే విజయం మనదేనన్నారు. ఈ సందర్భంగా వన్ని రెడ్డి జాగృతి సంక్షేమ సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖమార్కెట్‌కమిటీ చైర్మన్ జ్ఞానాంబ వారి మధు రెడ్డి, రత్నం రెడ్డి, బుజ్జి రెడ్డి, పెరుమాళ్ రెడ్డి, మప్పేటి సుబ్రహ్మణ్య రెడ్డి, చింతకాయల సుధాకర్ రెడ్డి, మల్లెంబాకం మునిక్రిష్ణారెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి, చంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి, పుదుల శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, బలరా మిరెడ్డి, మధు,చింతకాయలమునికుమార్, అశోక్ కుమార్, చిరంజీవి, యువత భారీ స్థాయిలో పాల్గొన్నారు.

నోటుపుస్తకాల వితరణ



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : సత్యవేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1989 బ్యాచ్ కి సంబంధి ంచిన నేస్తం (ఓల్డ్ స్కూల్ అసోసియేషన్ మెంబర్లు) వరదయ్యపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా తెలు గు గణితం ఆంగ్ల నోటు పుస్తకాలు అందించారు. ప్రధా నోపాధ్యాయురాలు సురేఖ అభ్యర్థన మేరకు సత్యవేడు నేస్తం సభ్యులు గోకుల కృష్ణ శాంత కుమార్ కవిత మొదలగు వారు కలిసి 7.8.2023 వ తేదీ సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమ యంలో పిల్లలకు అందించారు.ఈ సందర్భంగా గోకుల కృష్ణ మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని కోరారు.కుమార్ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని కోరారు.ప్రధానోపాధ్యాయురాలు.సురేఖ నేస్తం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సురేఖ అప్పారావు గోకుల కృష్ణ కుమార్ కవిత వాణి విద్యార్థులు పాల్గొన్నారు.